
నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
3 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా



# గోపిరెడ్డి వర్సెస్ పారిశుధ్య కార్మికులు



## సమ్మెను భగ్నం చేయాలని ప్రయత్నం
## అడ్డుకున్న మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు

**నరసరావుపేట మేజర్ న్యూస్:**
నరసరావుపేటలో పారిశుద్ధ్య కార్మికులు వర్సెస్ ఎమ్మెల్యే గా ఘర్షణ వాతావరణం నెలకొంది. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు యధావిధిగా సమ్మె చేస్తున్నారు. దీనివల్ల నరసరావుపేట పట్టణంలో పారిశుధ్యం పేరుకుపోయింది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం మున్సిపాలిటీలో పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దాంతో కార్మికులు అసహనానికి గురయ్యారు. ఒకపక్క మేము సమ్మె చేస్తుంటే వేరే వర్కర్లను తీసుకొచ్చి పారిశుద్ధ్య విధులు నిర్వహించే విధంగా ఎమ్మెల్యే ప్రోత్సహించటం సరైన పద్ధతి కాదు అంటూ అడ్డగించారు. పట్టణంలోని శివుడి బొమ్మ సెంటర్, మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో, మరవకట్ట ప్రాంతాల్లో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే తన సిబ్బందితో ర్యాలీగా ప్రధాన వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ట్రాక్టర్లలో ఎక్కించే ప్రయత్నం చేశారు. సమాచారం తెలుసుకున్న పారిశుద్ధ్య కార్మికులు ఆ సంఘటన వద్దకి చేరుకుని ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. పోలీసుల రక్షణలో **మిగతా 3వ పేజీలో**





# సమాజంలో మీడియా ప్రాధాన్యత పెరిగింది

- సాంకేతిక పరిజ్ఞానంతో అరచేతిలోనే ప్రపంచం
- ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం మీడియా సహకరించాలి
- అధికారంలోకి రాగానే జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చేస్తాం
- జర్నలిస్టుల ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా**
సమాజం సమాజంలో మీడియా ప్రాధాన్యత పెరిగిందని, పత్రికారంగం విస్తృతమైందని గురజాల మాజీ ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు అన్నారు. దాచేపల్లి లో మీడియా ఆత్మీయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. తన 30 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో మీడియా రంగం విస్తృతమైందన్నారు. 1994లో ఐదారు పత్రికలు మాత్రమే ఉండేవి అన్నారు. 1997లో ఒక ప్రైవేట్ ఛానల్ రంగ ప్రవేశం చేసిందన్నారు. ఇక అక్కడి నుండి ఎలక్ట్రానిక్ మీడియా రంగం విస్తరించుకుంటూ పోయిందన్నారు. ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంది అంటే జరిగిన సంఘటన నిమిషంలోనే తమ కళ్ళ ముందు ప్రత్యక్షమవుతుందన్నారు. మీడియా రంగం అంత ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. సమాజ హితమే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తున్న రాష్ట్ర భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకోవాలన్నారు. 2014 19 మధ్య తాను ఎమ్మెల్యేగా ఉన్నానని, తాను ఎవరి జోలికి పోలేదన్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే రాష్ట్రం ఎటో వెళ్లి పోతుందో నన్న భయమేస్తుంది అన్నారు. పుష్కరాలకు సంబంధించి 150 కోట్ల **మిగతా 3వ పేజీలో**


3 లో

## దేశ చరిత్రలో సీఎం జగన్ ఒక సంచలనం

# అమల్లోకి భూ హక్కుల చట్టం

ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమల్లోకి వచ్చింది. ఈ చట్టంపై ప్రతిపక్షాలు, లాయర్లు విమర్శలు చేస్తున్నారు. న్యాయస్థానం పరిధి నుంచి ఈ చట్టం బయటికి వెళ్లిందనేది విమర్శకుల అభిప్రాయం. దళారులను, మోసగాళ్ల నుంచి భూహక్కుదారులను కాపాడేందుకే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం అంటుంది. సాధ్యాసాధ్యాల గురించి ఆచరణలో తేలాల్సి ఉంది.
**నరసరావుపేట మేజర్ న్యూస్**

## దేశం" కార్యకర్త కుటుంబానికి రూ 50 వేల ఆర్థిక సాయం అందజేత



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి రూరల్ మండలం, పెద్దమక్కెన గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కత్తి శ్యామ్ ప్రమాదవశాత్తు మరణించారు. మంగళవారం సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గ్రామానికి చేరుకొని కత్తి శ్యామ్ కుటుంబాన్ని పరామర్శించారు. కత్తి శ్యామ్ పిల్లల భవిష్యత్తు కోసం "మాగులూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాను ప్రకాష్ " 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సహాయాన్ని కన్నా లక్ష్మీనారాయణ చేతులు మీదుగా శ్యామ్ కుటుంబ సభ్యులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోమటినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు, జిల్లా నాయకులు ఆళ్ళ సాంబయ్య, మక్కపాటి రామచంద్రరావు, కట్టా రమేష్, కోయ లక్ష్మయ్య, మందడి బాబు, గ్రామ సర్పంచ్ మందడి అన్నపూర్ణమ్మ సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



గురజాల, మేజర్‌న్యూస్ : శ్రీ పాత పాట అమ్మవారి దేవాలయంలో ప్రతి మంగళవారం వచ్చు భక్తులకు వృద్ధులకు అనాధలకు యాచకులకు స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. ఈ వారం షేక్ మౌలాలి జ్ఞాపకార్థం వారి కుమారులు రన్ను హుస్సేన్ బ్రదర్స్ సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ హుస్సేన్ పాల్గొని వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం చాలా గొప్పదని స్మైల్ ఫౌండేషన్ వారు పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుండా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షులు బండి రవి, షేక్ అజీస్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జనవరి 2వ తేదీ నుంచి 24వ తేదీ వరకు పట్టణ, మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహిస్తామని పశుసంవర్ధక శాఖ సిబ్బంది తెలిపారు. రెండు గ్రూపులుగా షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు ప్రారంభిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ ఈరోజు సుమారుగా 100 పశువులకు గాలికుంటు టీకాలు వేయటం జరిగిందన్నారు. వ్యాధి బారిన పడిన పశువులలో తీవ్రమైన జ్వరం, నోటి నుండి చొంగ కారటం, చూడి పశువులు ఈశుకుపోవడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం, పాలు తాగే దూడలలో వ్యాధి నిరోధక శక్తి తగ్గి మరణాలు సంభవించి పాడి రైతులు ఆర్థికంగా ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉందని, ఎద్దులలో పని సామర్థ్యం కూడా తగ్గవచ్చుని పశువైద్యాధికారులు తెలిపారు. ప్రభుత్వం పాడి రైతులకు ఆర్థిక నష్టం జరగకుండా నివారించేందుకు ఉచిత టీకాలు ఇస్తున్నారన్నారు. రైతు తురక విమల వైఫ్ ఆఫ్ హనుమంతరావు అడిగిన ప్రశ్నకు డాక్టర్ సమాధానమిస్తూ.. రైతు సోదరులు టీకా వేస్తే (పాలు తగ్గుతాయని) అపోహ వీడి దూడలకు , అన్ని వయస్సు చూలు పాలిచ్చే పశువులకు టీకాలు వేయించాలని పశు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు సహాయ సంచాలకులు మన్నవ సాగర్ బాబు, రైతు తురక విమల, పశు సహాయకులు పాల్గొన్నారు.

# ఏకపాత్రాభినయ పోటీల విజేతలు వీరే



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కళా ప్రవంతి ఆధ్వర్యంలో కేబీ రోడ్డులోని జంపని భాస్కరావు కల్యాణ మంటపంలో నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఏకాపాత్రాభినయ పోటీలో హైదరాబాద్ కు చెందిన బాపన పల్లి వెంకట స్వామి ప్రథమ బహుమతి రూ.6,000/- కైవసం చేసుకున్నారు. వీరు రావణ బ్రహ్మ వేషంలో ఏకపాత్ర వేశారు. ద్వీతీయ బహుమతి 5,000 /- దుర్యోధన పాత్రదారి బొబ్బేపల్లికి చెందిన వంగవోలు నాగేశ్వరావు , తృతీయ బహుమతి 4,000/- అర్జున ప్రతిజ్ఞ పాత్రధారి చీరాల కు చెందిన కె.నాగేశ్వరావు, చతుర్ద బహుమతి 3000/- మహారథి కర్ణ పాత్రధారి హైదరాబాద్ కు చెందిన ఎమ్. అర్జునరావు సాధించారు. అలాగే 3 కాంసోలేషన్ బహుమతులు వరుసగా ఒక్కొక్కరికి 2,000/- వంతున కె.శివకుమార్ (హైదరాబాద్), సి.వి.గంగాధరరావు (పెద్దకంచర్ల), వడ్రానం రాము (మందూరు), వున్నారు. అలాగే మూడు ప్రోత్సహక బహుమతులు ఒక్కొక్కరికి 1000/- వంతున వరసగా నూర్ భాష ఖాసీం (కంకటపాలెం), నీలం వెంకటేశ్వర్లు (పెదపాలెం), బోనం గురుమూర్తి (రంగస్థలం) లభించాయి. 5 ప్రత్యేక బహుమతులు ఒక్కొక్కరికి రు. 500 వంతున చల్లా నాగేశ్వరావు( బాపట్ల), గంగదాసు అంజిరెడ్డి (బలిజెపల్లి), కోపల్లె శ్రీనివాస్ (తాడేపల్లిగూడెం), తాల్లాబత్తుల బాల చందర్ (మైలవరం), ఎన్. తారక రామారావు (చీరాల) సాధించారు. ఈ పోటీలో 47 మంది పాల్గొన్నారు. విజేతలకు ఇండియన్ రెడ్ క్రాస్ కార్యదర్శి జంపని భాస్కరావు, కళా వచస్పతి ఏవి శివయ్య బహుమతులు, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత, బుల్లి తెర నటుడు, కవి విడదల సాంబశివరావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జెవివి పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు, గంత రామలింగం, గేరా రాజకుమార్ తదితరులున్నారు.

## మస్తాన్ భౌతిక కాయానికి మర్రి నివాళి



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దిరాల గ్రామంలో వైసిపి నాయకులు షేక్ మస్తాన్ మంగళ వారం స్వర్గస్తులైనారు. ఈవిష యం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి పార్థివ దేహాన్నీ సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. తన సంతాపం తెలియజేసారు. వారివెంట ఏవిఎం సుభానీ ,నాయుడు రమేష్,,అత్తలూరి షరీఫ్, మాలెంపాటి నరసింహరావు, మాలెం పాటి రామారావు ,చాపలమడుగు రవి, ఆరా సుభానీ , నబీ తదితరులు న్నారు.

## "దేశం" తీర్థం పుచ్చుకున్న కొత్తూరు "బీసీ" నాయకులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాజుపాలెం మండల టిడిపి అధ్యక్షుడు పెద్దిరాజు, అంచుల నరసింహారావు ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామానికి చెందిన బిసిలు మంగళవారం మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో పార్టీలో చేరారు. "దేశం" తీర్థం పుచ్చుకున్న వారిలో బట్టు అంకమ్మరాజు, గోసుల వేగయ్య, బట్టు వెంకటేశ్వర్లు, కవల బాలయ్య, వేల్పుల సుబ్బారావు, దమ్మాలపాటి శ్రీనివాసరావు, కవల సాంబయ్య, బట్టు బాలహనుమంతరావు, వేల్పుల ఏడుకొండలు, దమ్మాలపాటి ఎల్లయ్య, నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్సిపి నుంచి టిడిపి పార్టీలోకి చేరారు. వీరిని, మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా నాయకులు పూజల కోటయ్య, బత్తుల వెంకటస్వామి, బండారు నాగరాజు, నర్రా బాబురావు, జానీ ఖాజావలి సీతయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## షేక్ మస్తానన్‌వలి మృతిలినివాళి అర్పించిన మల్లెల నాయుడు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: చిలకలూరిపేట మండలంలోని మద్దిరాల గ్రామంలో ఆరా సర్వే సంస్థ అధినేత ఆరా మస్తాన్ బాబాయ్ షేక్ మస్తాన్‌వలి( టైలర్ మస్తాన్) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు మంగళవారం మద్దిరాల గ్రామం వెళ్లి మస్తాన్‌వలిపార్థివదేహం వద్ద నివాళి అర్పించారు. ఆరా మస్తాన్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. 47 సంవత్సరాల చిన్న వయసులోనే మస్తాన్‌వలి మృతిచెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు మాలెంపాటి నరసింహారావుగారు, పార్టీ పట్టణ క్లస్టర్ 1 అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, నాయకులు పంగులూరి వెంగళరాయుడు, సాపా సైదావలితదితరులు పాల్గొన్నారు.



# మంత్రి అంబటి తొత్తు గా వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వాధికారులు... ముఖ్యంగా పోలీస్ అధికారులు మంత్రి అంబటి రాంబాబుకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. మంత్రి మాట వినని పోలీస్ ఆఫీసర్స్ ను విఆర్ లోకి పిలవటం ఆనవాయితీ గా మారిం దని విమర్శించారు. మంగళవారం "కన్నా" కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంత్రి, ఆయన అనుయాయులు చెప్పిన మాట వినని ఇన్సెపెక్టర్, సబ్ ఇన్సెపెక్టర్ లను సత్తెనపల్లి డీస్పీ వేధించటం వల్ల విఆర్ లోకి పంపించటం జరు గుతుందని పేర్కొన్నారు. అంబటి చెప్పటం దాన్ని వెంటనే డీస్పీ అమలు పరచటం ప్రజలపై కేసులు పెట్టడం అలా చేయని వారిని అన్యాయంగా, అక్ర మంగా తప్పుడు కేసులు పెట్టమని చెప్పటం అలా చేయని పోలీస్ అధికా రులను తప్పించటం సత్తనపల్లి సబ్ డివిజన్లో జరుగుతున్న తంతు అని వారు విమర్శించారు. ముఖ్యం గా తెలుగు దేశం పార్టీ నాయ కులను, కార్యకర్తలను, సానుభూ తిపరులను వెంటపడి తిట్టడం, కొట్టడం అలా కొట్టని సీఐ, ఎస్సై లను తొలగించి, వారిని వీఆర్ లోకి పం పటం జరుగుతుందన్నారు. డీస్పీ, మంత్రి అంబటికి బంధువు కావ డంవల్ల ఆయన తాన అంటే డీస్పీ తంధానా అనటం పరిపాటిగా మారి ందని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ విమర్శించింది. ఇలాగే జరిగితే వారంతా హ్యూమన్ రైట్స్ కమిషన్ కి ఫిర్యాదు చేయడం జరు గుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతిని ధి పూజల కోటయ్య, నాయకులు అనుమో యలు జయరామ్, బాపయ్య చౌదరి, సీత య్య, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

# గోపిరెడ్డి వర్సెస్ పారిశుధ్ధ్య కార్మికులు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే ఉన్నారు. దాంతో తోపులాట జరిగింది. ఎమ్మెల్యే అనుచరులు పారిశుధ్ధ్య కార్మికుల్లో ఉన్న మహిళలను బలవంతంగా లాగి పక్కకు నెట్టి వేశారు. వేరే కార్మికుల చేత చెత్తను సేకరించడానికి వీల్లేదని మునిసిపాలిటీ పారిశుధ్ధ్య కార్మిక సిబ్బంది అడ్డం తిరిగారు. అప్పటికే ట్రాక్టర్లో ఎక్కించిన చెత్తను లాగి రోడ్లు పైకి పడవేసే ప్రయత్నం చేశారు. దాంతో పోలీసులు కలగజేసుకున్నారు. కార్మికులను చదరగొట్టారు. కొంతమంది కార్మికులను నరసరావుపేట ఒకటవ పట్టణ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అనంతరం మరి కొంతమంది కార్మికులు స్టేషన్ వద్దకు వెళ్లి స్టేషన్ ముందు బైఠాయించి నినాదాలు చేశారు.

**చంద్రబాబుకి అమ్ముడు పోయారు..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కి అమ్ముడుపోయారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ మునిసిపాలిటీలలో సమ్మె ప్రభావం లేదని అన్నారు. కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వంలో పారిశుధ్ధ్య కార్మికులకు గతం కంటే మెరుగ్గా రూ.12 వేలు శాలరీ పెంచామని అన్నారు. మొత్తంగా రూ .24 వేల రూపాయలు శాలరీ ఇస్తున్నామన్నారు. కానీ కార్మికులు సిపిఎం ,సిపిఐ పార్టీ నాయకుల మాటలు విని సమ్మె చేస్తున్నారని అన్నారు.

**రౌడీలతో దాడి చేయించారు**



నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శాంతియుతంగా సమ్మె చేస్తున్న మున్సిపాలిటీ పారిశుధ్ధ్య కార్మికులపై దాదాపు 30 మంది రౌడీలతో దాడి చేయించారని మహిళా సంఘం నాయకులు శివకుమారి అన్నారు. మహిళలని చూడకుండా ఎమ్మెల్యే తీసుకొచ్చిన రౌడీలు తమపై భౌతిక దాడులకు సిద్ధపడ్డారని అన్నారు. పోలీసుల సమక్షంలోనే ఇటువంటి చర్య జరుగుతుంటే అడ్డుకోలేదని అన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి పూర్తిగా అవినీతిలో కూరుకుపోయారని అన్నారు. నియోజకవర్గంలో అనేక భూములను కబ్జాలు చేశారని అన్నారు. ఆయనకు టిక్కెట్టు వస్తుందో రాదు అనే భయాందోళనలో ఉన్నారని అన్నారు. పారిశుధ్ధ్య కార్మికుల సమ్మెను భగ్నం చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టిలో పడితే ఎలాగోలా టిక్కెట్ వస్తుందనే దురాలోచనతో ఈ దాడి చేయించారని విమర్శించారు.

**గంజాయి కేసులు పెట్టిస్తారు జాగ్రత్త**




ఈ సంఘటన అనంతరం పారిశుధ్ధ్య కార్మికుల సమ్మె శిబిరం వద్దకు తెలుగు దేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ధన బలంతో, అధికార బలంతో, పోలీసుల బలంతో రౌడీయిజం చేస్తున్నారని విమర్శించారు. ఆయనకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా పోలీసు వ్యవస్థను ఉపయోగించి గంజాయి, ఇతర రాష్ట్రాల మద్యం కేసులను బనాయిస్తున్నారని అన్నారు. కార్మిక సంఘం నాయకులు జాగ్రత్తగా ఉండాలని, రానున్న రోజుల్లో వారిపై గంజాయి కేసులు పెట్టి జైలుకు పంపిస్తారని అన్నారు. ఇలాంటి అవినీతిపరుడైన ఎమ్మెల్యేని కార్మిక సంఘాల ఐక్యమై తరిమికొట్టాలని అన్నారు. పారిశుధ్ధ్య కార్మికల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# సమాజంలో మీడియా ప్రాధాన్యత పెరిగింది

(మొదటి పేజీ తరువాయి)

నిధులు తెచ్చి అభివృద్ధి చేశామన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నియంతృత్వ పోకడలు కనిపిస్తున్నాయన్నారు. ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం సహకరించాలన్నారు. రానున్న కాలంలో టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. తాము అధికారంలోకి రాగానే నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టు కాలనీ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుత సమాజంలో సామాన్యుడి మనుగడే కష్టమైందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అర్ధమయ్యే విధంగా మీడియా తెలియజేయాలన్నారు. సమాజ హితం కోసం పనిచేసే మీడియా రంగాన్ని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారు అన్నారు. సమావేశంలో నాయకులు గుంటుపల్లి నాగేశ్వరరావు డాక్టర్ వరలక్ష్మి అక్కినపల్లి బాలయ్య, మండల కన్వీనర్ చంద్రశేఖర్ ( బద్రి), వేముల తిరుమల కుమార్ నర్ర పుల్లయ్య, తంగేళ్ల శ్రీనివాసరావు జనసేన నాయకులు అడపా శ్రీను, అంబటి మల్లి పాల్గొన్నారు.

# అమల్లోకి భూ హక్కుల చట్టం

**నరసరావుపేట మేజర్ న్యూస్**

ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చి మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఏపీలో భూ హక్కుల చట్టాన్నిఅమల్లోకి తెచ్చింది వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం. ఏపీ ల్యాండ్ టైట్లింగ్ చట్టం 2023ను ఈ సంవత్సరం అక్టోబర్ 31 నుంచే అమల్లోకి తెచ్చారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి జీవో నంబర్ 512 జారీ చేశారు. అయితే దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ నవంబర్ 14న విడుదలైంది. ఈ చట్టానికి రాష్ట్రపతి ఆమోదం కూడా లభించడంతో రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కుల చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. భూమి హక్కులపై యజమానులు, కొనుగోలుదారులకు పూర్తి భరోసా ఇచ్చేలా ఈ చట్టాన్ని రూపొందించారు. మోసాలకు తావులేకుండా యజమానులను శాశ్వత హక్కుదారులను గుర్తించి రిజిస్ట్రర్లో నమోదు చేస్తారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలోనే భూ హక్కుల చట్టం (ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్) అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ లో తప్ప ఏ రాష్ట్రంలోనూ లేదు.

**ఎలా అమలు చేస్తారు?**

భూ హక్కుల చట్టం (ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్) ప్రకారం స్థిరాస్థి హక్కుల రిజిస్టర్ రూపొందిస్తారు. దీనివల్ల యజమాని తప్ప మరొకరు స్థిరాస్థిని అమ్మే అవకాశం ఉండదు. రాష్ట్రంలోని మొత్తం స్థిరాస్థుల శాశ్వత రిజిస్టర్, వివాద రిజిస్టర్తోపాటు కొనుగోలు రిజిస్టర్ను కూడా తయారుచేస్తారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులను సవరిస్తారు. ఇందుకుగాను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేస్తారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారి కింద మండల స్థాయిలో లాండ్ టైట్లింగ్ అధికారులను నియమిస్తారు.

**ల్యాండ్ టైట్లింగ్ అధికారి బాధ్యతలు**

భూమి హక్కులను రిజిస్టర్ చేసే బాధ్యత ల్యాండ్ టైట్లింగ్ అధికారికే ఉంటుంది. ఈ అధికారి నియామకంపైనే అనేక విమర్శలు వస్తున్నాయి. లీగల్ సమస్యపై న్యాయస్థానానికి ఆపిల్ చేసుకోవాలంటే ఈ అధికారి అనుమతి తప్పనిసరి అనేది ఈ చట్టంలో ఉందని అంటున్నారు. స్థిరాస్థి గుర్తింపు సంఖ్య, స్థిరాస్థి ఉన్న ప్రాంతం, యజమాని పేర్లు, బదిలీలకు సంబంధించిన సమాచారం, అలాగే ఆస్తి వారసత్వ సమాచారం, ఇంటిపై ఉన్న దావాలకు సంబంధించిన సమాచారం ఇలా మొత్తం వివరాలతో టైటిల్ రిజిస్ట్రీని నిర్వహిస్తారు. పలు దశల్లో విచారించి ఎంక్వైరీ చేసిన తర్వాత టైట్లింగ్ అధికారి భూముల యజమానులను శాశ్వత హక్కుదారులుగా గుర్తిస్తారు. అతని పేరును భూహక్కుదారుడి రిజిస్టర్లో నమోదు చేస్తారు.

**భూ హక్కుల చట్టం ప్రకారం...**

ఒకసారి రిజిస్టర్లో భూహక్కు దారుడి పేరు నమోదైన తర్వత ఆ భూములపై ఎవరూ కోర్టుకు వెళ్లే అవకాశం ఉండదు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ ట్రిబ్యునల్స్లోనే తేల్చుకోవాల్సి ఉంటుంది. అంతే తప్ప కోర్టుకు వెళ్లడానికి లేదు. రాష్ట్రస్థాయి ట్రిబ్యునల్ తీర్పులపైనే హైకోర్టులో సవాల్ చేసే అవకాశం ఉంటుంది. ఆ క్రమంలో హైకోర్టు ప్రత్యేక బెంచ్ను నియమించాల్సి ఉంటుంది. ఒకవేళ టైటిల్స్ రిజిస్టర్లో ఉన్న భూమి హక్కుదారుడు మరణిస్తే వారసులు దరఖాస్తు చేసుకోవచ్చు. అప్పుడు మరణించిన భూ హక్కుదారుడి పేరును వారసుల పేర్లతో భర్తీ చేసుకోవచ్చు. ఈ అధికారం ల్యాండ్ టైట్లింగ్ అధికారికే ఉంటుంది. ఇలా భూ హక్కుల చట్టం (ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్) అమల్లోకి రావడం వల్ల భూమి యజమానులు, కొనుగోలుదారులకు పూర్తి భరోసా లభించినట్టు అవుతుంది.

# గోపాళం నాగేశ్వరరావు మృతికి మాజీ మంత్రి పుల్లారావు నివాళి

**చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్**



బొప్పుడి గ్రామం నందు మాజీ మునుసూబ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోపాళం నాగేశ్వరరావు మంగళవారం మృతి చెందగా అక్కడికి విచ్చేసి వారి పార్థీవ దేహానికి ఘన నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మరియు చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్ మోహన్ ,నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ , నియోజకవర్గ రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.

# ప్రజా నాయకుడిగా బొర్రా

**సత్తెనపల్లి,మేజర్ న్యూస్:** రాజకీయ పార్టీలో నాయకత్వం అంటే పూల పాన్పు కాదు...నిప్పుల కొలిమిపై నవ్వుతూ కూర్చోవాలి... కనిపించని కత్తుల వంతెనపై కవాతు చేయాలి... శత్రువులను కూడా చిరునవ్వుతో పలకరించాలి... అందరిని ప్రోత్సహిస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ, ఆపదలో ఉన్న వారికి అన్నీ తానై అండగా నిలబడాలి.... ఇవన్నీ చేయాలంటే ఓపిక, నేర్పు అవసరం. వీటన్నింటినీ పూర్తిగా అర్థం చేసుకుని జనసేన పార్టీలో తక్కువ సమయంలో నియోజవర్గ నాయకత్వ బాధ్యతలను చేపట్టి, పార్టీని క్షేత్రస్థాయిలో బలపేతం చేస్తూ, కార్యకర్తలకు అండగా ఉంటూ అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు శక్తివంచన లేకుండా చేస్తున్న నేత బొర్రా వెంకట అప్పారావు. ఒకవైపు వ్యాపారవేత్తగా రాణిస్తూనే రాజకీయాల్లో అంచలంచలుగా ఎదుగుతున్నారు.

**ఎన్నికల్లో గెలుపు కోసం:**

రానున్న ఎన్నికల్లో జనసేన– టిడిపి పొత్తు ఖాయం కావడంతో పార్టీ తీసుకున్న నిర్ణయం మేరకు నియోజవర్గంలో జనసేన –టిడిపి పొత్తు ఆవశ్యకతను వివరిస్తూ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం సాధించే లాగా కృషి చేస్తున్నారు. ప్రతి గ్రామానికి వెళ్తూ ప్రజల్లో మమేకం అవుతూ, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ జనసేన ప్రభుత్వం వస్తుందని అందరి కష్టాలు తీరతాయని భరోసా ఇస్తున్నారు. పల్లెపల్లెలో జనసేన జెండాలను ఎగురవేస్తూ స్థానిక యువతను చైతన్యం చేస్తూ రానున్న ఎన్నికల్లో జనసేన ఓటింగ్



శాతం పెరిగేలా శ్రమిస్తున్నారు.

**మాట ఇచ్చారు – రోడ్డు వేశారు...!!**

పట్టణంలోని ఆరో వార్డులో వావిలాల ఘాట్ నిర్వాసితులు నివాసముంటున్న ప్రాంతంలో సరైనటువంటి రోడ్లు కాలువలు లేకపోవడంతో వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆ ప్రాంతం మొత్తం నీటిమయం అయ్యింది. దాంతో పాటు పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయి దోమలు తీవ్రంగా ఉండటంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నారు. సమస్యను తెలుసుకున్న బొర్రా వెంకట అప్పారావు ఆ ప్రాంతాన్ని పరిశీలించి రోడ్డు బాగు చేస్తానని కాలనీ ప్రజలకు మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కొద్ది రోజుల్లో రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టారు. పరిసరాల్లోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నాను అంటూ వారికి భరోసా ఇచ్చారు.

**సమస్యలపై బొర్రా గళం....!!**



రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ బిల్డింగ్ పై నెలకొన్న సమస్య ను పరిష్కరించాలని దీక్ష చేస్తున్న సభ్యులకు మద్దతు తెలిపారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు ఇచ్చి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మిచౌంగ్ తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఇలా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వారికి మద్దతునిస్తూ, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా బొర్రా అక్కడికి చేరుకుంటారు. వారిని పరామర్శిస్తారు. వారికి చేతనైన ఆర్థిక సాయం అందిస్తారు. నియోజక వర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ప్రజా సమస్యలపై సభ నిర్వహించి వాటిపై పరిష్కారానికి పోరాటం హామీ ఇచ్చారు.ఏ నాయకుడు చేయని విధంగా ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వారిలో మమేకమవుతూ ప్రజా నాయకుడిగా ముద్ర వేసుకుంటున్నారు.

### ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని

## ఎంపీ కృష్ణదేవరాయలుని కోరిన భాను ప్రసాద్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలను టెన్ పాయింట్ ఫార్ములా సాధన కమిటీ కన్వీనర్ మాదాసు భాను ప్రసాద్ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ గృహములో సోమ వారం కలిసి ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు కొరకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన పార్లమెంట్ సభ్యులు ఫోన్లో మున్సిపల్ అధికారులకు అంచనాల వివరాలను స్వయంగా కలిసి తెలియ జేయాలని చెప్పారు. ముందుగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదే వరాయలకు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కు, ఆరా ఫౌండేషన్ చైర్మన్ ఆరా మస్తాన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు..

# రహదారి నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు: రాజేష్ నాయుడు

### ఆర్ అండ్‌బి అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడిన మల్లెల రాజేష్ నాయుడు

### రెండు రోజుల్లో పనులు మొదలు పెడతానన్న కాంట్రాక్టర్



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్:చిలకలూరిపేట నియోజకవర్గం లోని యడ్లపాడు మండల పరిధిలో బోయపాలెం- ఫిరంగిపురం మధ్య రహదారి నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని... అధికారులు, కాంట్రాక్టర్లు ఈ రహదారి నిర్మాణంపై ప్రత్యేక దృష్టిసారించి బోయపాలెం, గోపాలపురం, సంగం, చంఘీజ్‌ఖాన్‌పేట, సంతపేట, కోట, కొండవీడు, హౌస్ గణేశునిపాడు, పుట్టకోట పరిసర గ్రామాల ప్రజలు, ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. యడ్లపాడు మండలంలోని బోయపాలెం - గోపాలపురం - సంగం- చంఘీజ్‌ఖాన్‌పేట - సంతపేట - కోట - కొండవీడు- హౌస్ గణేశునిపాడు - ఫిరంగిపురం మార్గంలో రహదారి నిర్మాణం గురించి ఆర్ అండ్ బీ అధికారులు, కాంట్రాక్టర్‌తో రాజేష్ నాయుడు మంగళవారం మాట్లాడారు. ఫిరంగిపురం - కొండవీడు - చంఘీజ్‌ఖాన్‌పేట - సొలస - లింగారావుపాలెం రహదారి నిర్మాణ నిధుల విడుదలలో జాప్యం కారణంగా మధ్యలోనే నిలిచిపోయిన నేపథ్యంలో సంబంధిత కాంట్రాక్టర్ వెంకట్రావును రాజేష్ నాయుడుగారు స్థానిక తన కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. ప్రభుత్వం నుంచి నిధులు తాను విడుదల చేయిస్తానని వెంటనే పనులు మొదలు పెట్టాలని కాంట్రాక్టర్ వెంకట్రావుకు సూచించారు. రెండు రోజుల్లోనే పనులు మొదలుపెడతానని కాంట్రాక్టర్ ఈ సందర్భంగా రాజేష్ నాయుడు తో చెప్పారు.

# అయోధ్య శ్రీరాముల వారి శోభాయాత్ర కార్యక్రమం



కారంపూడి,మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా కారం పూడి పట్టణమునందు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు వారి పిలుపుమేరకు జనవరి 22న శ్రీరామ జన్మభూమి భవ్య మందింరంలో రాముల వారి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా శ్రీ లక్ష్మీ చెన్నకే శవ స్వామి దేవస్థానం అర్చకులు కొమం దూరి సత్యనారాయణ ప్రసాదాచార్యులు పూజా కార్యక్ర మం నిర్వహించి ఈరోజు మన కారంపూడి పట్టణంలో మండలంలోని ప్రతి గ్రామం నుంచి రామ భక్తజనులు భజన మండలి సభ్యులు మహిళా భక్తులు యువజనులు భక్త మహాశయులు అంద రూ పాల్గొని జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదంతో కారంపూడి గ్రామపురవీధులలో అయోధ్య శ్రీరాముల వారి చిత్రపటంతో శోభా యాత్ర నిర్వహించడం జరిగినది మండలంలోని ప్రతి గ్రామం నుంచి వచ్చిన భక్తజన బృందంనకు ఉమ్మడి గుంటూరు జిల్లాల రెవిన్యూ డివిజన్ ఆర్ఎస్ఎస్ కార్యదర్శి జిగురు. ప్రతాప సింహ్ శాస్త్రి, పల్నాడు ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముక్ ఎల్ .పుల్లారావు, గురజాల ఆర్ఎస్ఎస్ కంద కార్యదర్శి అనంత. నరసింహారావు చేతుల మీదుగా అయోధ్య శ్రీరామ జన్మభూమి అక్షితలు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల శాఖ అధ్యక్షులు చిట్టిపోలు నరసింహారావు మరియు పరిషత్ సభ్యులు కజం ఆంజనేయులు, శెట్టి హనుమంతరావు, భవిరిశెట్టి రామారావు, వెచ్చ వాసు, కొత్త నరసింహారావు, మద్దు హనుమం తరావు, గణితి అమరయ్య, కొత్తమాసు బ్రహ్మేశ్వర రావు, గుండా సుబ్బారావు, కొత్త మాసు రామ్మోహ న్రావు, వాసవి మహిళా కమిటీ భవనారి అనంతల క్ష్మి మరియు సభ్యులు వాసవి సేవాదళ్ మహిళా కమిటీ గుండా నాగమల్లేశ్వరి మరియు సభ్యులు, మహిళా భక్తులు, వాసవి యువజన సంఘం, భక్తజనులు మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన భక్తజనులందరికి శోభాయాత్ర కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాలు అందించడం జరిగినది.

## గోగులపాడులో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాసు



గురజాల, మేజర్‌న్యూస్: మండలంలోని గోగులపాడు గ్రామంలో మంగళవారం వైయస్సార్ మెమోరియల్ రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. మైదానంలో క్రికెట్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని శారీరకంగా దృఢంగా నిలవాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించిన అంగన్వాడీలు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని కోరుతూ 22వ రోజు సమ్మె శిబిరం కొనసాగింది, పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్దకు గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి వచ్చిన సందర్భంగా అంగన్వాడీలు తమ సమస్యల తోకూడిన వినతి పత్రాన్ని అందజేశారు.తమ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి కి పంపాలని వారు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీవెంటనే అమలు చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని వారి నినాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ఇచ్చిన సమస్యల వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మీ డిమాండ్లు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు అంగన్వాడీలు డి శాంతమణి, సుజాత,కవిత, బుజ్జి,విజయరాణి,శివకు మారి, సఖియా, జయశ్రీ విజయరాణి శివరంజని, ఊర్మిళ పాల్గొన్నారు.

## షేక్ మస్తాన్ వలిపార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: చిలకలూరిపేట రూరల్ మండలం, మద్దిరాల గ్రామం నందు షేక్ మస్తాన్ వలి మృతి చెందగా అక్కడికి విచ్చేసి మస్తాన్ వలి పార్థివదేహానికి ఘన నివాళర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి వర్యులు ప్రత్తిపాటి పుల్లారావు మరియు ప్రముఖ ఆరా ఫౌండేషన్ అధినేత ఆరా మస్తాన్, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారా యణ మరియు మద్దిరాల పార్టీ గ్రామ నాయకులు నివాళులర్పించారు.

# ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులకు ఘన సన్మానం



వినుకొండ, మేజర్‌న్యూస్ : నరసరావుపేట డివిజన్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా నియమితులైన పట్రా చార్లీ, మోషే లను నియోజకవర్గం పాస్టర్లు ఘనంగా సన్మానించారు.బొల్లాపల్లి మండలం మూగచింతల పాలెం గ్రామానికి చెందిన పట్రా జార్జి శావల్యాపురం మండలం వయ్యకల్లు గ్రామానికి చెందిన మోషేలు వినుకొండశాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆశీస్సులతో ఈ పదవులకు ఎన్నికైన నేపథ్యాన్ని పురస్కరించుకొని స్థానిక నరసరావుపేట రోడ్డులోని జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు గుండాల స్వెనోమ్ కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నూజెండ్ల మండల వైఎస్సార్సీపీ పార్టీ కన్వీనర్ నక్కు నాగిరెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు గుం డాల స్వెనోమ్ లు నూతనంగా ఎన్నికైన సభ్యులను పూలమాలలు, శాలువాల తో ఘనంగా సన్మానించా రు. అనంత రం వారు ఇరువురు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, ల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని సూచించారు. శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ నియోజ కవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారి టీలకు రాజకీయ పదవుల పంపకాల లో మంచి గుర్తింపుని ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అన్ని ఎస్సి, ఎస్టీ బీసీ మైనారిటీ పేదల మహిళల అభ్యున్నతి కొరకే అన్నారు. వినుకొండ నియోజకవర్గం లో మరోసారి బొల్లా బ్రహ్మనాయుడు ను ఎమ్మెల్యే గా గెలిపించుకొని సీఎం గా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని పాస్టర్లు అందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ,శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కొరకు ప్రార్ధనలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్ల సంఘం నాయకులు అమృత పూడి జాన్ హైడ్ రాజు, కొత్త రవికిరణ్, రెడ్డి బోయిన గాంధీ, రాజేంద్రప్రసాద్, దేవప్రసాద్, రామయ్య, బండి సీమోను, ఇస్సాక్, సుందర రావు, పీటర్, ప్రేమ్ కుమార్, బెజవాడ రూబెన్ రాజు, గాలి కోటేశ్వరరావు, రాజు, చిలక యాకోబు పాల్గొన్నారు.

## నరగాయపాలెం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 క్యాంపు నిర్వహణ

### శిబిరాన్ని సందర్శించి రోగులను పరామర్శించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ మేజర్‌న్యూస్: ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల్ని మరింత చేరువ చేసేందుకు శ్రీకారం చుట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమం వినుకొండ నియోజక వర్గంలో మంగళవారం ప్రారంభమైంది. వినుకొండ రూరల్ మండలంలోని నరగాయ పాలెం సచివాలయ పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభించారు. ఆయన వైద్యసేవలు పొందుతున్న రోగులను పరామర్శించారు. శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, గత ఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందన్నారు. కార్యక్రమం ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలకు వారి ఇంటి ముంగిటిలోనే పరిష్కారాన్ని, వైద్య సేవల్ని అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ చికిత్సల వ్యయం పరిమితిని సీఎం జగనన్న రూ.25 లక్షలకు పెంచారని అన్నారు.రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి అవసరమైన సందర్భాలలో నెట్వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేసి ఉచిత వైద్య సేవలు అందిస్తారు. ఈ బాధ్యతను పూర్తిగా ఫ్యామిలీ డాక్టర్, సీహెచ్ఓలు, ఎఎన్ఎంలు తీసుకుంటారని అన్నారు. చికిత్స అనంతరం పేషెంట్లకు అవసరమైన కన్సల్టేషన్ సేవలతో పాటు అవసరమైన మందుల్ని కూడా వారికి అందజేస్తారన్నారు.వైద్య ఆరోగ్య సేవల్ని అందించే విషయంలో ఏఒక్క గ్రామాన్ని వదిలి పెట్టరాదన్న లక్ష్యాన్ని నిర్ణయించుకు న్నట్లు వెల్లడించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మం ద్వారా పేషెంట్లందరినీ ఆరోగ్య శిబిరాలనుండి సిహెచ్వోలు, ఏఎన్ఎంలు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రుల లోని ఆరోగ్యమిత్రల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించేలా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. రెండోదశ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని ఇళ్లల్లో ఉన్న దీర్ఘకాలిక రోగులు, గర్భవతులు, బాలింతలతో పాటు ప్రసవానంతర శిశు సంరక్షణ సేవలు, అన్ని వయస్సుల వారి ఆరోగ్య సమస్యలకు వైద్య సేవల్ని అందించనున్నారని పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ స్థాయి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష పార్టీ, ప్రజా సంఘాల సమావేశం



వినుకొండ మేజర్‌న్యూస్: పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్ లో ఉన్నటువంటి సిపిఐ ఎం.యల్. లిబరేషన్ కార్యాలయం లో రైతు సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల మరియు ప్రజా సంఘాల ముఖ్య సమావేశము జరిగింది. సమావేశంలో అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూహక్కుల చట్టం వలన ఈ రాష్ట్రంలోని చిన్న కారు రైతులు ఎస్సీ, ఎస్టీ రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం వేసినటువంటి టైటిల్ ఆక్ట్ కమిటీలో అనేకమంది ఐఏఎస్ ఆఫీసర్ కమిటీగా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కమిటీలను, మండల టిఆర్ ఆఫీసర్ని నియమించి వివాదంలో ఉన్న భూమిని వారి దగ్గరికి వెళ్లి చెప్పుకోవాలి. ఆ కమిటీ వాళ్లు ఏది రాస్తే అదే అమల్లో ఉంటుంది. వాళ్ళ గ్రామాలలో అనేకమంది చదువురానాటు వంటి వాళ్ళు ఉన్నారు. వాళ్ళు ఏ కారణమైన చేత నైనా రెండు సంవత్సరాలు చూసుకోకపోతే హైకోర్టులో మాత్రమే ఆ భూమి నాది అని రుజువు చేసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ ఇవాళ రెండు ఎకరాలు, ఐదు ఎకరాలు ఉన్నటువంటి చదువు రాని రైతులు ఎంతో మంది ఉన్నారు. ఈ మార్పులు రైతు గమనించకపోతే ఆయా భూమ్మీద హక్కులు కోల్పోయే పరిస్థితి ఉన్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడు ప్రతిపక్ష పార్టీలతో గానీ, రైతు సంఘాలతో గాని చర్చించకుండా జీవోల ద్వారా అమలు చేయటము పేదల భూములను కబ్జా చేసి స్వాధీనం చేసుకునేటువంటి అధికార పార్టీకి మాత్రం ఉపయోగం కాని, రైతాంగానికి ఎలాంటి ఉపయోగం లేదని, ఇలాంటి చట్టం భారతదేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయడం లేదని, మన రాష్ట్రంలోనే ఈ చట్టాన్ని అమలు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద కుట్ర చేస్తుందని భూమిని అన్యాక్రాంతం చేసే వాళ్ళకి ఈ చట్టం ఉపయోగపడుతుందని, సామాన్యులు బలైపోతారని ఈ చట్టాన్ని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సిపిఐ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గం లో ప్రజా సమస్యల మీద పోరాటాలు చేస్తున్నటువంటి కార్మిక సంఘాలు, నాయకులు పై ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు నియంతృత్వ పోకడలు అమలు చేస్తున్నాడని దీన్ని వెంటనే అరికట్టాలని ఇలాంటి నియంతృత్వ వాదులు ఎమ్మెల్యేగా కొనసాగడానికి వీలులేదని ఆవేదన చెందారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో గతంలో పరిపాలించినటువంటి తెలుగుదేశం పార్టీ మాత్రమే వినుకొండ పట్టణంలో కొన్ని పనులైన చేశారు గాని బ్రహ్మనాయుడు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి తేవడం చేతకాలేదని అన్నారు. జనసేన అధికార ప్రతినిధి అభిమన్యు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విలువలుఇవ్వకుండా నియంతృత్వ పోకడలో భూ హక్కులు చట్టం తీసుకురావడం అన్యాయమని, అదే బాటలో వినుకొండ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు నడుస్తున్నాడని ప్రజాస్వామ్యానికి విలువలు లేకుండా చేస్తున్నాడని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభివృద్ధి ఏమి చేయలేదని, మాటల గారడీలు తప్ప ఆచరణలో ఏమీ లేదని, ఇలాంటి వాళ్లు మరలా గెలవకుండా ప్రజాసంఘాలందరూ ఐక్యమై ఎమ్మెల్యేని ఓడించాలని పిలుపునిచ్చారు. మాల మహానాడు తాలూకా అధ్యక్షుడు కీర్తిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్రహ్మనాయుడు అవినీతిని ప్రశ్నించిన వారిని, వారి చర్యలను ఖండించిన వారిని అన్ని రకాలుగా తప్పుడు కేసులు పెట్టి మానసిక వేధింపులు గురి చేస్తున్నాడని, జాలపాలెం లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రభుత్వానికి అమ్మి, పేదలకు అన్యాయం చేశాడని ఇదేమిటి అని ప్రశ్నించి హైకోర్టుకెళ్తే అనేక విధాలుగా బెదిరింపులు చేస్తున్నాడని ఆవేదన చెందారు. ఏఐసీసీ టు యు కార్యదర్శి మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గం లో ఒక వినుకొండ మండలంలోనే 1100 ఎకరాల భూమి ఉందని 2019 నుంచి ఈరోజు వరకు పేదలకు పంచలేదని ఎమ్మెల్యే అనుచరులకు ప్రభుత్వ భూములు ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వాళ్ళని కాపాడుతున్నాడని ఇలాంటి వాళ్ళని మరలా గెలిపించకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కే నాయుడు, ఎంఐఎం పార్టీ నాయకులు బాజీ, టిడిపి నాయకులు భాస్కరు, వెంకటేశ్వర్లు, ఓబులాపురం ఆంజనేయులు, రూబెన్, లాయర్ శివరాం, సిపిఐ నాయకులు వందనం, ప్రజాసంఘాల నాయకుడు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది. ఒకటి అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలు అందరు కలిసి రాబోయే ఎన్నికల్లో బొల్లా బ్రహ్మనాయుడుని ఓడించాలని, వినుకొండ నియోజకవర్గంలో అభివృద్ధిపై అనేక రోడ్లుకి మరమ్మతులు చేసి చింతలచెరువు నూజెండ్ల రింగురోడ్లకి రిపేర్లు చేసి లక్షల రూపాయలు దోపిడీ చేశారని, మున్సిపాలిటీలో లక్షల రూపాయలు అవినీతి జరిగిందని, వినుకొండ డిగ్రీ కాలేజీలో కాంపౌండ్ గోడ, స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం పేరుతో 94 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని, గత ఎన్నికల్లో వాగ్దానం చేసిన ఏ ఒక్కహామీ నెరవేర్చలేదని, వినుకొండ లో వంద పడకల హాస్పిటల్ ని తీసుకొస్తానని, వెటర్నరీ కాలేజీ తీసుకొస్తానని, ఐటిఐ కాలేజీ తీసుకొస్తానని, జూనియర్ మహిళా కళాశాల తీసుకొస్తానని, ఇంజనీరింగ్ కాలేజీలు తీసుకొస్తానని, వాగ్దానం చేసినప్పటికీ ఆ వాగ్దానాలలో ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నుంచి వినుకొండ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఫండ్ తీసుకురాలేదని, బ్రిడ్జిలు కడతానని అనేక వాగ్దానాలు చేయడం జరిగింది. ఈ వాగ్దానాలలో ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోగా వరికపూడి సెల ప్రాజెక్టు నేను పూర్తి చేస్తానని పూర్తి చేయకపోతే చొక్కా పట్టుకొని నిలదీయమని ఆ రోజున ప్రగల్భాలు పలకడం జరిగింది ! ఈ రోజు వరకు శంకుస్థాపన తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు పోలేదని, ఎమ్మెల్యే దృష్టిలో అభివృద్ధి అంటే ఆయన పొలాల చుట్టూ రోడ్లు వేయటం, కొండ మీద రోడ్డు వేయటం ఇదే అభివృద్ధి అని ఉద్దేశం , ఆయన వాగ్దాటి తోటి ప్రతిరోజు అబద్ధాలను ప్రచారం చేసుకుంటూ అదే నిజమని ప్రజలకు నమ్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. మీ వాగ్దానాలు ఎందుకు అమలు చేయరని అడిగిన వామపక్ష నాయకుల పైన భౌతిక దాడులు, అసభ్య పదజాలాలతో తిట్టడం తప్పితే ఏమీ లేదని అందువలన రాబోయే ఎన్నికల్లో బ్రహ్మనాయుడుని ఓడించాలని అందరూ ఏకైక తీర్మానం చేయడం జరిగింది. త్వరలో వినుకొండ నియోజకవర్గ అభివృద్ధిపై, అవినీతిపై సదస్సును ఏర్పాటు చేస్తున్నారు. ఈ సదస్సులో ఎన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయో సమాచార చట్టం కింద వాస్తవాల్ని ఆ సమావేశంలో బయటపెడతామని తెలియపరిచారు.

# ఆరోగ్య సురక్ష సేవలు వినియోగించుకోవాలి:జిల్లా కలెక్టర్ శివశంకర్






నరసరావుపేట మేజర్‌న్యూస్: రెండో విడత ఆరోగ్య సురక్ష సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పల్నాడు జిల్లాకలెక్టర్ శివశంకర్ అన్నారు. మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. పల్నాడుజిల్లాలో ప్రారంభించారు. అచ్చంపేట ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో మంగళ శుక్రవారాల్లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి బుధవారం నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఆరు నెలలపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో రెండో విడతలో 13,945 ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో మొదటి దశలో 12,423 ఆరోగ్య శిబిరాలు నిర్వహించి 1,64,982 మంది రోగులను వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు తరలించి వారికి ఉచిత వైద్య సేవలు అందించారు. రెండవ దశ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రంలోని అన్ని ఇళ్లలో దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు మరియు బాలింతలు, ప్రసవానంతర శిశు సంరక్షణ సేవలు, అన్ని వయస్సుల ఆరోగ్య సమస్యలకు వైద్యసేవలు అందించబడతాయి. అవసరమైన సందర్భాల్లో నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫరల్ చేయడం ద్వారా ఉచిత వైద్య సేవలు అందించబడతాయి. ఆరోగ్య శిబిరం నిర్వహించే తేదీకి ముందు, ప్రతి వాలంటీర్ వివరాలతో ప్రతి ఇంటికి రెండుసార్లు తిరిగి రావాల్సి ఉంది. వాలంటీర్లు మొదటి వైద్య శిబిరానికి 15 రోజుల ముందు.. రెండవ శిబిరానికి మూడు రోజుల ముందు ఇంటిని సందర్శించి వారికి శిబిరం నిర్వహించే తేదీని గుర్తు చేస్తారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, పట్టణ, వార్డు సచివాలయాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఒక్కో ఆరోగ్య శిబిరానికి కనీసం ముగ్గురు వైద్యులతో పాటు ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు, ఒక పారామెడికల్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ ఇన్‌ఛార్జ్‌గా ఉంటారు. రెండో దశ ఆరోగ్య పరిరక్షణ వైద్య శిబిరాల్లో గ్రామీణ ప్రాంతాలకు 92 రకాల మందులు, పట్టణ ప్రాంతాలకు 152 రకాల మందులను సిద్ధం చేశారు. ఇవి కాకుండా అత్యవసర అవసరాల కోసం మరో 14 రకాల మందులు, వైద్య పరీక్షల కోసం ఏడు రకాల కిట్‌లను సిద్ధంగా ఉంచినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది.

## నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

పిడుగురాళ్ళ టౌన్, మేజర్ న్యూస్ జనవరి 2 ః పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటరు -సంజీవరెడ్డి నగర్ పరిధిలోగల వార్డు సచివాలయము నెం. 10 (నెమిలిరెడ్డి బజార్-2) సచివాలయమునకు సంబంధించిన ప్రజలకు అవసరమైన చికిత్స చేయుటకు, మందులు ఇచ్చుటకు బుధవారం ఉదయం 9.00 గంటలకు మిలిటరీ కాలనీ నందు, బాబు జగజ్జీవన్ రాంస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు పిడుగురాళ్ల పట్టణ నగర కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.



## శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: విజయపురి సౌత్ లోని స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు ఆలయ పూజారి ప్రశాంత్ శర్మ పూజ చేయించుకుని స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా ఉన్న స్వాములు 45 రోజులు అయ్యప్ప దీక్ష తీసుకొని భక్తిశ్రద్ధలతో మండల దీక్షను నిర్వర్తించారు. మాల ధారణం దీక్ష ముగించుటకు, గురుస్వామి నాగరాజు స్వామి ఆధ్వర్యంలో మాలలు వేసుకున్న అయ్యప్ప స్వాములు దీక్ష పూర్తి చేయుటకు గురు స్వామి తో ఇరుముడి కట్టించుకున్నారు. అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని దీక్ష విరమించుటకు 18 మంది అయ్యప్ప స్వాములు కేరళ రాష్ట్రంలోని శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు, అయ్యప్ప స్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 'నవరత్నాలు-నవ మోసాలు' పుస్తకావిష్కరణ



పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : జగన్ వైఫల్యాలపై నవరత్నాలు నవ మోసాలు అనే పుస్తకాన్ని పెదకూరపాడు మండల పరిధిలోని హుస్సేన్ నగరం గ్రామంలో మంగళవారం పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ సత్తెనపల్లి నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కన్నా లక్ష్మీనారాయణ లు కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్ర చరిత్రలో ఇచ్చిన హామీలన్నీ నీటి మీద రాతలుగా మార్చిన ఏకైక సీఎం జగనే అన్నారు. నవరత్నాలు పేరు చెప్పి ప్రజల్ని నవవిధాలుగా మోసం చేశారని, హామీల అమలు కోసం ప్రశ్నిస్తే అణచివేతలు, అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేయడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. నవరత్నాలుంమేనిఫెస్టోంజగన్‌రెడ్డి పాదయాత్ర హామీల అమలులో 85 శాతం ఫెయిల్ అయ్యాయన్నారు. నవరత్నాలు, నవ మోసాలయ్యాయి పేరుతో రూపొందించిన 152 పేజీల పుస్తకాన్ని అన్ని వర్గాల ప్రజలకు అర్థమయ్యే విధంగా రూపొందించి ఆవిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చిన అంగన్వాడీలు

వినుకొండ, మేజర్‌న్యూస్: దున్నపోతులాంటి వైఖరి కలిగిన వైసిపి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలంటూ అంగన్వాడీలు మంగళవారం దున్నపోతుకు వినతి పత్రం అందజేసిన నిరసన తెలిపారు. 22 రోజులుగా అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తుంటే ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం కురిసిన చందంగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించాలంటే కోరుతూ దున్నపోతు వినతి పత్రం అందించారు. అంగన్వాడీలు ప్రత్యేకించి డిమాండ్ చేయడం లేదని ఎన్నికల ముందు సీఎం మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలంటూ కోరుతున్నట్లు తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. హనుమంత్ రెడ్డి, నాసర్ బి, ఏటీసీ నాయకులు ఏ. మారుతి వరప్రసాద్, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య భద్రతను పెంచుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష

### ఎమ్మెల్యే నంబూరు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య బాధ్య తను ప్రభుత్వం తీసుకొని పనిచేస్తోం దని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడు మండలం పాటిబండ్ల గ్రామంలో రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులో జరుగుతున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి వెళ్లి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రాథమిక వైద్య పరీక్షల ద్వారా అనారోగ్య సమస్యలను గుర్తించడం జరుగుతుందన్నారు. వారికి హెల్త్ క్యాంపుల్లో ఉచిత వైద్యపరీక్షలు, ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. వైద్య సిబ్బంది కూడా ప్రజలకు ఆరోగ్యశ్రీచికిత్సలు, వైద్యం అందించే ఆస్పత్రుల గురించి అందరికీ అవగాహన కల్పించారన్నారు. సీఎం శ్రీ వైఎస్ జగన్ గారి హయాంలో ప్రభుత్వాస్పత్రులు కూడా నాణ్యమైన వైవద్యసేవలు అందిస్తున్నాయన్నారు. క్యాన్సర్ వంటి వ్యాధులకు కూడా ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స అందుతోందన్నారు. గత ప్రభుత్వం హయాంలో పేదల ప్రాణాలు గాలిలో దీపాలుగా మారాయని మండిప డ్డారు. దోచుకోవడం తప్ప.. ప్రాణా లు కాపాడాలన్న కనీస ఆలోచన కూడా లేకుండా పోయిందన్నారు. కానీ జగనన్న పాలనలో ఆస్పత్రులు కొత్త రూపు నంతరించుకున్నాయన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో సుమారు 25 కోట్ల రూపాయలతో ప్రభుత్వాస్పత్రులు ఆధునీకరిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో హెల్త్ వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్యసేవ లను ఇంటి ముందుకే తెచ్చామన్నా రు. త్వరలోనే పెదకూరపాడులో రూ.9 కోట్లతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిం చబోతున్నామన్నారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన ఆరోగ్యం కోసం నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్న సీఎం శ్రీ వైఎస్ జగన్ మెహన్ రెడ్డి గారికి ప్రజాశీర్వాదం ఉంటుందన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, ఇతర తెదేపా నాయకులు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన కార్యకర్తలు మరణించగా వారి కుటుంబాలను నియోజకవర్గ నాయకులతో కలిసి పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ మంగళవారం పరామర్శించారు.క్రోసూరు మండలం, 88 తాళ్లూరు గ్రామానికి చెందిన పోనికి శ్రీను గారి తాతయ్య పోనికి కొండయ్య . (80సం") వృద్ధాప్యం కారణంతో తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి భౌతికాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే క్రోసూరు మండలం, ఆవులవారిపాలెం గ్రామానికి చెందిన అల్లరి సుధాకర్ కుమార్తె అల్లరి కృష్ణ సాయి గారు, అనారోగ్యంతో మరణించినారు. ఈ విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొమ్మలపాటి శ్రీధర్ వెంట పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచేటి సాయిబాబు, వారితోపాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లేళ్ల వెంకట్రావు , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ బాషా , పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గాదే సూర్యనారాయణ , తోక వెంకట్రావు,దొడ్లేరు గ్రామ పార్టీ అధ్యక్షులు చందు, మైనారిటీ నాయకులు మొగల్ జాను , ఆవులూరిపాలెం గ్రామ సర్పంచ్ శ్రీను,నరసయ్య గారు,అల్లరి వెంకటేశ్వర్లు , మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ఐక్యంగా పనిచేస్తాం: ఎం రాధాకృష్ణ




చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉండి అనేక మంది ప్రముఖులను గెలిపించిన ఎడ్లపాడు మండలాన్ని తిరిగి కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా తీర్చిదిద్దేందుకు అందరం ఐక్యంగా కృషి చేస్తామని ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి మల్లికార్జునరావు అన్నారు మండల కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షుడు మర్రి భాస్కర్ రావు అధ్యక్షతన జరిగిన మండల కాంగ్రెస్ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ కన్వీనర్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని రుద్రరాజు నాయకత్వంలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త ఎన్నికల వరకు అవిశ్రాంతంగా కష్టపడాలని కోరారు ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనకు భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం వైసీపీ ల పాలనకు మధ్య గల వ్యత్యాసాన్ని గమనిస్తున్నారని అన్ని వర్గాలకు మేలు చేయగల కాంగ్రెస్ పార్టీ మన దేశానికి శ్రీరామరక్ష గా భావిస్తున్నారని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రతి వారి గుండె తలుపు తట్టి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించమని కోరాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా త్వరలో మండల, గ్రామ కమిటీల నియామకం పూర్తిచేసుకుని ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి మల్లికార్జునరావు కార్యనిర్వహక అధ్యక్షులు మర్రి భాస్కర రావు పేరేచర్ల రాఘవ రాజు ఈమని శివారెడ్డి నీలం రమేష్ పుల్లగూర పరదేశి నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ వడ్డేపల్లి కృష్ణ మైనారిటీ సెల్ నాయకులు షేక్ సిరాజ్, షేక్ బాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కారు చోల స్వప్న కుమార్ మండల కాంగ్రెస్ బిసి విభా గం అధ్యక్షుడు ఐలా పురం కోటేశ్వరరావు షేక్ బాజీ సాగి నరసింహారావు షేక్ మస్తాన్ వలి శెట్టి సాం బయ్య ఎడ్లూరి హనుమయ్య తాళ్లూరి నాగేశ్వర రావు తాళ్లూరి రామారావు సాగి హను మయ్య రామిశెట్టి వెంకట సుబ్బారావు ఈమని శివారెడ్డి ఐలాపురం కోటేశ్వరరావు షేక్ సిరాజ్ షేక్ బాజీ మద్దెల సురేష్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# 3వ తేదీ నుంచి పెంచిన పెన్షన్ల పంపిణీ: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

### గ్రామాల్లో పండుగలా నిర్వహించాలని పిలుపు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెన్షన్లను రూ.3 వేలకు పెంచారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పెన్షన్ల పంపిణీపై ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. ముందుగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు వారం రోజుల పాటు పెంచిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 3వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్టు తెలిపారు. నియోజ కవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఏటా పెన్షన్లు పెంచుకుంటూ వచ్చారన్నారు. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు ఆపకుండా ఇచ్చిన ఘనత జగన్ గారిదేనన్నారు. ఈ నెలలోనే వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత నిధులు కూడా లబ్దిదారులకు అందబోతున్నాయన్నారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజల సంతోషాన్ని పంచుకుంటామన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని సూచించారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గారిదేనన్నారు. అందుకే ప్రజలు ఆయనకు మరోసారి పట్టం కంట్టేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు. తానుకూడా నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశానన్నారు. నాలుగున్నరేళ్లలో గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. ప్రజలు తనపై అభిమానాన్ని ఇలాగే కొనసాగించి మరోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మరోసారి పెదకూరపాడు నియోజకవర్గంలో, రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురడం ఖాయమని స్పష్టం చేశారు.



- ఏషియన్ గేమ్స్‌లో భారత్ 28 స్వర్ణం, 38 రజత, 41 కాంస్య పతకాలతో 107 పతకాలను సాధించింది. 60 ఏళ్ల ఆసియా క్రీడల చరిత్రలో భారత్ కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన కావడం గమనార్హం.
- దేశంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ కొనసాగుతోంది.
- బీహార్ రాష్ట్ర జనాభాలో దాదాపు 63 శాతం మంది ఓబీసీలు, ఈబీసీలు ఉన్నట్టు సర్వేలో తేలింది. రాష్ట్ర మొత్తం జనాభా 13.07 కోట్లు ఉండగా.. అందులో అత్యంత వెనుకబడిన తరగతుల(ఈబీసీ) వారు 36 శాతం, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీ) వారు 27.13శాతం ఉన్నారని నివేదిక వెల్లడించింది. ఎస్సీలు రాష్ట్ర జనాభాలో 19.65 శాతం, ఎస్టీలు 1.68శాతం మంది ఉన్నారు. అగ్రకులాల వాళ్లు 15.2శాతం ఉన్నారు. మతాల పరంగా రాష్ట్రంలో 81.99శాతం జనాభాతో హిందువులు ఉన్నారు. 17.70శాతం ముస్లింలు ఉన్నారు
- అత్యంత వేడి సంవత్సరంగా 2023 రికార్డు సృష్టించింది.
- గుజరాత్‌లో కొత్తగా నిర్మించిన ప్రపంచంలోనే




అతిపెద్ద కార్పొరేట్ ఆఫీస్ హబ్ అయిన సూరత్ డైమండ్ బోర్స్ భవనాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.సూరత్‌లోని డైమండ్ రీసెర్చ్ అండ్ మర్కంటైల్ (డ్రీమ్) సిటీలో నిర్మించిన ఈ బిల్డింగ్ ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాలయ భవనంగా గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది. దాదాపు రూ.3,500కోట్ల వ్యయంతో 35.54 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ మెగాస్ట్రక్చర్‌లో 9 గ్రౌండ్ టవర్లతో పాటు 15 అంతస్తులు ఉన్నాయి.
- క్రిమిసంహారక మందు మోనోక్రొటోఫస‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. డికోఫోల్, డినోక్యాప్, మెథోమైల్‌లను కూడా నిషేధించింది.
- సిక్కింలో భారీవరదలు సృష్టించిన బీభత్సంలో చుంగ్తాంగ్ డ్యామ్ కొట్టుకుపోయింది.
- చంద్రయాన్-3 చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ అయిన ఆగస్ట్ 23ను జాతీయ అంతరిక్ష దినంగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.
- భారత వైమానిక దళం తూర్పు ద్వీపసముద్ర తీరప్రాంతంలో బ్రహ్మోస్ మిస్సైల్ ఎర్త్ టూ ఎర్త్ వెర్షన్‌ను విజయవంతంగా పరీక్షించింది.
- జడ్జీలు దేవుళ్లు కారని, న్యాయవాదులు, కక్షిదారులు వారి ముందు చేతులు కట్టుకొని ఒదిగి ఉండాల్సిన అవసరం లేదని కేరళ హైకోర్టు ప్రకటించింది.
- ఎన్నికల అక్రమాలను నివారించేందుకు ఎన్నికల సంఘం 'సీ విజిల్' యాప్‌ను తెచ్చింది.
- గాంధీ శాంతి పురస్కార ఎంపిక కమిటీలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు స్థానం




లభించింది.
- మ్యాన్‌హోల్స్ క్లీన్ చేస్తూ కార్మికుడు మరణిస్తే, 30 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సుప్రీంకోర్టు తెలిపింది.
- ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ మధ్య రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్(ఆర్ఆర్‌టీఎస్) కారిడార్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు.
- భారత ఎన్నికల సంఘం మాజీ ప్రధాన కమిషనర్, కేంద్ర మాజీ మంత్రి 86 ఏళ్ల మనోహర్ సింగ్ గిల్ కన్నుమూశారు.
- చార్‌ధామ్ యాత్రలో పాల్గొన్న వారిసంఖ్య 50లక్షలు దాటింది.
- తమ మతం ఆమోదించినప్పటికీ రెండో వివాహం చేసుకోవాలనుకునే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తెలిపారు. భార్య బతికుండగా ఉద్యోగులు రెండో వివాహం చేసుకోవడాన్ని ఇటీవల ప్రభుత్వం నిషేధించింది
- త్రిపుర గవర్నర్‌గా నల్లు ఇంద్రసేనారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.
- దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల పాఠ్యపుస్తకాల్లో 'ఇండియా' అనే పదాన్ని 'భారత్'గా మార్చాలంటూ 'నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ ఎన్‌సీఈఆర్‌టీ కమిటీ ప్రతిపాదించింది.
- దేశంలో జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాల పరిశీలనకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీతో లా కమిషన్ భేటీ అయ్యింది.
- రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను క్లియర్ చేయకపోవటంపై తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.
- అయోధ్య రామమందిరంలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనకు ముహూర్తం ఖరారైంది. జనవరి 22న ప్రధాని నరేంద్ర మోదీ మృగశిర నక్షత్రంలో అభిజీత్ ముహూర్తంలో 12.20 గంటలకు రామ్‌లల్లాకు రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు.
- ఆర్‌బీఐ మాజీ గవర్నర్ ఎస్.వెంకటరమణన్ కన్నుమూశారు.
- సూర్యుడి అధ్యయనంకోసం ప్రయోగించిన ఆదిత్య ఎల్1 శాటిలైట్‌లో ఉన్న ఆదిత్యసోలార్‌విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్ సౌరగాలుల స్టడీని ప్రారంభించింది.
- ఒకసారి ఆమోదాన్ని నిలుపుదల చేసిన తర్వాత రాష్ట్ర అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికి గవర్నర్ పంపలేరని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.
- ఉత్తరకాశీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో 17రోజుల తర్వాత 41మంది కార్మికులను ఉత్తరకాశీలో కూలిన సిల్క్యారా సొరంగం నుంచి రక్షించారు.
- ఆమ్ ఆద్మీ పార్టీ సరికొత్త 'అంబేద్కర్ ఫెలోషిప్ ఫర్ పొలిటికల్ చేంజ్'ను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది.
- దేశంలో గత ఐదేళ్లలో పాల ఉత్పత్తి 22.81 శాతం పెరిగింది, మొత్తం ఉత్పత్తిలో 15.72శాతంతో ఉత్తర ప్రదేశ్ మిగిలిన రాష్ట్రాల కన్నా ముందంజలో ఉంది.




- కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్‌నెస్ కేంద్రాల పేరును ఇక నుంచి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌గా పిలుస్తారు.
- గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ) స్క్రీనింగ్‌కు యానిమేటెడ్ మూవీ 'ది లైట్' ఎంపికైంది.
- ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగా విష్ణు డియో సాయ్ ఎంపికయ్యారు.విష్ణుడియో సాయ్ గతంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రధాని నరేంద్రమోదీ తొలికేబినెట్‌లో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు.
- బహుజన్ సమాజ్‌పార్టీ (బీఎస్పీ) అధ్యక్షురాలు, మాయావతి తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్ తన రాజకీయ వారసుడని వెల్లడించారు.
- పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణ మూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రాపై బహిష్కరణ వేటు పడింది.
- మిజోరం అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ నాయకుడు లాల్‌దుహోమా సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు.
- చెరకు నుంచి ఇథనాల్ తయారీపై కేంద్రం నిషేధం విధించింది.
- ప్రపంచంలోని అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఐదోసారి చోటు దక్కించుకున్నారు.
- గుజరాత్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన గార్బా నృత్యం యునెస్కో సాంస్కృతిక వారసత్వ సంపద జాబితాలో చోటు దక్కించుకుంది.
- అత్యంత సురక్షితమైన నగరంగా కోల్‌కతా వరుసగా మూడవసారి నిలిచింది.
- దేశంలోనే అతిపెద్ద సర్వేనౌక ఐఎన్ఎస్ సంధాయక్ భారత నౌకాదళంలో చేరింది.
- గుజరాత్ రాష్ట్రం ఈ ఏడాది కూడా లాకప్‌డెత్‌లలో మొదటిస్థానంలో నిలిచింది.
- వచ్చే ఏడాది జరుగనున్న జనగణన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి రానున్నాయని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
- 'కాన్‌స్టిట్యూషన్: చెక్ అండ్ బ్యాలెన్సస్' పేరిట ఇటీవల నిర్వహించిన ఓసదస్సులో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్ఎఫ్ నారీమన్ గడిచిన ఏడాది కాలంలో జరిగిన నాలుగు కీలక పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేశారు. అవి బీబీసీపై ఐటీ దాడులు, ఎన్నికల కమిష నర్ల నియామకాలను చేపట్టే త్రిసభ్య కమిటీ నుంచి సీజేఐ తొలగింపు, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ పలు బిల్లులను తన దగ్గరే పెట్టుకోవటం, ఆర్టికల్ 370 రద్దు తీర్పు.
- రాజస్థాన్ నూతన ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ శర్మ ప్రమాణస్వీకారం చేశారు.
- గుజరాత్‌లోని సూరత్ ఎయిర్‌పోర్టుకు అంతర్జాతీయ హోదా లభించింది.
- మహిళా ఉద్యోగుల నెలసరి దినాలు వేతనంతో కూడిన సెలవుగా ఇవ్వాలన్న ప్రతిపాదనను కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి స్మృతీ ఇరానీ వ్యతిరే కించారు.

- తమ రాష్ట్ర అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దని మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ మిజోరం సీఎం లాల్‌దుహోమాకు సూచించారు.
- మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా మోహన్‌యాదవ్, ఛత్తీస్‌గఢ్ సీఎంగా విష్ణుదేవ్‌సాయ్ ప్రమాణస్వీకారం చేశారు.
- జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (రెండవ సవరణ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.
- టిబెటన్ ఆధ్యాత్మిక గురువు, 14వ దలైలామా టెన్జిన్ గ్యాట్సో 13 ఏళ్ల తర్వాత సిక్కింను సందర్శించారు.
- జమ్మూకశ్మీర్‌లో ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.
- రంజాన్ మాసంలో ముస్లింలు ఇచ్చే ఇఫ్తార్ విందుకు యునెస్కో (ఐక్యరాజ్యసమితి విద్య, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ) గుర్తింపు లభించింది.
- బెంగుళూరుకు చెందిన మ్యూజిక్ కంపోజర్ రిక్కీ కేజ్ "డివైజ్ టైడ్స్" ఆల్బమ్‌కు గ్రామీ అవార్డు గెలుచుకోవటం ద్వారా 3వ సారి ఈ అవార్డు అందుకున్న వ్యక్తిగా రికార్డు నెలకొల్పాడు.
- ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనిఅల్బనోస్ భారత్‌లో పర్యటించారు.
- భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాలతో కూడిన చతుర్భుజ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశం 2023 మార్చి3న న్యూఢిల్లీలో జరిగింది.
- వందే భారత్ రైలును నడిపిన మొదటి మహిళా లోకో పైలెట్‌గా సురేఖా యాదవ్ రికార్డు నెలకొల్పారు.
- తెలుగు చిత్రం ఆర్ఆర్ఆర్‌కు దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు లభించింది.
- పార్లమెంట్‌లో స్మోక్ బాంబుల అలజడికి ప్రధాన



సూత్రధారి లలిత్ ఝాను పోలీసులు అరెస్ట్ చేశారు
- మధ్యప్రదేశ్‌లోని నౌరదేహి, రాణి దుర్గావతి అభయారణ్యాలను కలిపి ఒకే టైగర్ రిజర్వ్‌గా ఏర్పాటు చేసారు.
- బీహార్‌లో రిజర్వేషన్లు 65%కు పెంచుతూ అసెంబ్లీ తీర్మానం ఆమోదించింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు గల 10% కలిపితే మొత్తం రిజర్వేషన్లు 75% అవుతాయి.
- ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో భారతవృద్ధి రేటు 6.4%గా ఎస్&పి గ్లోబల్ రేటింగ్ (అమెరికా) అంచనా వేసింది.
- అరుణాచల ప్రదేశ్‌లోని బ్రహ్మపుత్ర నదీ తీరంలో మ్యూజిక్ ఫ్రాగ్ అనే కొత్త జాతి కప్పను కనుగొన్నారు.
- జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా జీవిత చరిత్ర "ఫరూక్ ఆఫ్ కాశ్మీర్' ను అశ్వనీ భట్నాగర్, ఆర్‌సి గంజ్ సంకలనం చేసారు.
- సుధామూర్తి రాసిన చిన్న పిల్లల పుస్తకం 'కామన్ ఎట్ అన్‌కామన్'ను పెంగ్విన్ సంస్థ ప్రచురించింది.
- గవర్నర్‌పేట టు గవర్నర్స్ హౌస్ - ఎ హిక్స్ ఒడిస్సీ పుస్తకాన్ని పి.ఎస్. రామమోహనరావు తమిళనాడు మాజీ గవర్నర్ రాసారు.

## నోబెల్ బహుమతులు - 2023

| నోబెల్ ప్రైజ్ కేటగిరీ | విజేతలు | ప్రకటన తేదీ | ఎంపిక చేసే సంస్థ | ఎందుకు ప్రకటించారు |
|---|---|---|---|---|
| మెడిసిన్ | కటాలిన్ కారికో మరియు డ్రూ వైస్మాన్ | 2 అక్టోబర్ 2023 | కరోలిన్ మెడికల్ ఇన్స్టిట్యూట్, స్వీడన్ | COVID-19కి వ్యతిరేకంగా అత్యంత ప్రభావవంతమైన mRNA వ్యాక్సిన్‌ల అభివృద్ధి |
| భౌతికశాస్త్రం | పియరీ అగోస్టిని, ఫెరెన్క్ క్రౌజ్ మరియు అన్నే ఎల్ హ్యులియర్ | 3 అక్టోబర్ 2023 | రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, స్టాక్‌హోమ్ | అణువు, పరమాణువుల్లోని ఎలక్ట్రాన్స్ డైనమిక్స్‌లపై పరిశోధనలు, కాంతి తరంగాల అటోసెకండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పద్ధతి అభివృద్ధి |
| రసాయన శాస్త్రం | మౌంగి బావెండి, లూయిస్ బ్రస్ మరియు అలెక్సీ ఎకిమోవ్ | 4 అక్టోబర్ 2023 | రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, స్టాక్‌హోమ్ | నానో టెక్నాలజీకి సంబంధించి 'క్వాంటం డాట్స్' ఆవిష్కరణ |
| సాహిత్యం | జోన్ ఒలావ్ ఫోస్సే | 5 అక్టోబర్ 2023 | స్వీడిష్ అకాడమీ, స్టాక్‌హోమ్ | నార్డిక్ దేశాల సాహిత్యంలో వినూత్న నాటకాలు, గద్య పద్య రచనలు |
| శాంతి | నర్గెస్ మొహమ్మది | 6 అక్టోబర్ 2023 | నార్వేజియన్ నోబెల్ ఇన్స్టిట్యూట్, ఓస్లో | ఇరాన్‌లో మహిళల అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటం |
| ఆర్థిక శాస్త్రం | ప్రొఫెసర్ క్లాడియా గోల్డిన్ | 9 అక్టోబర్ 2023 | బ్యాంక్ ఆఫ్ స్వీడన్ | లేబర్ మార్కెట్‌లో మహిళా కార్మిక ఉత్పాదక శక్తిపై పరిశోధన |

# సమస్యల పరిష్కారంపై

# అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలి

**తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణలో అశ్రద్ధ చేయొద్దు- నిధులు సమకూర్చే విసయం నేను చూసుకుంటా**

**అధికారులు ప్రతి రోజూ వార్డుల పర్యటనలు చేయాలి**

**మునిసిపల్ ఛైర్మన్, అధికారులతో సమావేశమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు.**



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: పట్టణం లో నెలకొన్న సమస్యల పరిస్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని.. నిధులు సమకూర్చే విసయం తాను చూసుకుంటానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు మునిసిపల్ అధికారులకు సూచించారు. చిలకలూరిపేట మునిసిపల్ ఛైర్మన్ సేక్ రఫాని, మునిసిపల్ కమిసనర్, డీఈ, ఏఈ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో మల్లెల రాజేష్ నాయుడు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్‌నాయుడు మాట్లాడుతూ పట్టణంలో ప్రతిరోజు ఇంటింటి నుంచి చెత్త వ్యర్థాల సేకరణ సజావుగా సాగాలని... నివాసగృహాల మధ్య చెత్తనిల్వ కేంద్రాలు లేకుండా చూడాలన్నారు. పట్టణం మొత్తం ఒకేరోజు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. పట్టణంలోని ప్రతి వీధిలో వీధి దీపాలు కచ్చితంగా ఉండాలని.. వెలిగించాలని పట్టణ శివారు ప్రాంతాలతో పాటు అన్ని ప్రధాన కూడళ్లు, మార్గాలలో సీసీ కెమేరాల నిఘా ఏర్పాటు చర్యలపై దృష్టిసారించాలన్నారు. అధికారులు ప్రతిరోజూ వార్డు పర్యటనలు చేయాలని క్షేత్రస్థాయిలో ప్రజలతో మాట్లాడి వారు దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రఫానీ, కమిసనర్ సీహెచ్ గోవిందరావు, డీఈ తోట వెంకటరమణ, ఏఈ చల్లా శ్రీనివాసరావులు మాట్లాడుతూ పట్టణంలో నిత్యం 62టన్నుల చెత్త వ్యర్థాలు విడుదలవుతుండగా 32టన్నులు జిందాల్ పవర్ ప్లాంట్‌కు పంపడం జరుగుతోందన్నారు. 30టన్నులు మానుకొండవారిపాలెం వద్ద ఉన్న డంపింగ్ యార్డుకు తరలిస్తున్నట్లు తెలిపారు. చెత్త సేకరణ మరింత మెరుగ్గా జరగాలంటే తక్షణం డంపర్ బిన్స్ 10, చెత్త సేకరణ ట్రాలీలు 30 కొనుగోలు చేయాల్సి ఉందని, పట్టణంలో మొత్తం ఇంటర్ కనెక్షన్‌లు చేసేందుకు కోటి రూపాయల వరకు నిధులు అవసరమవుతాయని రాజేష్ నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రాజేస్ నాయుడు వెంటనే నిధులు విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. రెండు మూడు రోజులలో తూర్పు మాలపల్లి ప్రాంతంలోని శివారు కాలనీలకు ఇంటింటికీ తాగునీరు సరఫరా అయ్యే విధంగా పనులు పూర్తి చేస్తామని ఇంజనీరింగ్ అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా మునిసిపాలిటీలో విలీనమైన గణపవరం, పసుమర్రు గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని రాజేష్ నాయుడు అధికారులకు సూచించారు. కౌన్సిలర్‌లు, ప్రజా ప్రతినిధులు ఏ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. ఎక్కడా ఏ చిన్న కంప్లెయింట్ కూడా రాకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు ఇస్మాయిల్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 75 తాళ్లూరును సందర్శించిన ఎన్నారైలు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఎన్నారై గుత్తికొండ గురవారెడ్డి, కమల దంపతులు సందర్శించారు. పాఠశాలలో నూతన విద్యావిధానం, ఐఎఫ్ ప్యానెల్స్ బోర్డులు, బైజూస్ కంటెంట్ టాబ్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్ ద్వారా జరుగుచున్న బోధనను పరిశీలించి విద్యార్థులతో సంభాషించారు. తర్వాత జూనియర్ కాలేజి,కిచెన్ గార్డెన్,జగనన్న గోరుముద్ద తదితర అంశాలను పరిశీలించారు.భవిష్యత్ పాఠశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.యోగా విద్యార్థులు ప్రదర్శించిన భారతీయ యోగా ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు,పేరెంట్స్ కమిటీ గురవారెడ్డి,కమల దంపతులను దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి,పీసి ఛైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాటిబండ్లలో విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ట్యాబులను పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు పంపిణీ చేశారు. పెదకూరపాడు మండలం పాటిబండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. పాఠశాలలో ఉన్న 36 మంది 10వ తరగతి విద్యార్థులకు విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని వసతులను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## నూతన పెన్షన్లు పంపిణీ చేసిన బొల్లా



వినుకొండ మేజర్‌న్యూస్: ఇచ్చిన మాట ప్రకారం వైయస్సార్ పెన్షన్ కానుక వినుకొండ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించిన పెన్షన్ల పెంపు వారోత్సవాల కార్యక్రమం. పెన్షన్ల పెంపు కార్యక్రమంలో మండల నాయకులతో కలసి పెన్షన్ల పెంపు పంపిణీ చేసిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఈ నెల నుండి పెన్షన్ పెంపు రూ.3000లకు పెంచుతూ, మంగళవారం నుండి 8 వ తేదీ వరకు పెన్షన్ల పెంపు ఉత్సవాలు జరుగుతాయని శాసన సభ్యులు మాట్లాడటం జరిగింది. కార్యక్రమంలో పెన్షన్ లబ్ధిదారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త టైటిలింగ్ చట్టంతో ప్రజల ఆస్తులకు జగన్ ఎసరు: మాజీ మంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: కొత్త ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజల ఆస్తుల్ని ఏకమొత్తంగా కొట్టేసే కుట్రకు తెరలేపారని ఆందోళన వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. సామాన్య ప్రజలు, రైతుల భూమి హక్కుల్నే ప్రమాదంలో పడేసిన జగన్ మార్కు అరాచక చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. అసలే బడిత ఉన్నవాడిదే రాజ్యం అన్నట్లుగా మారిన రాష్ట్రంలో కొత్త చట్టం ప్రజల పాలిట గొడ్డలిపెట్టు అవుతుందని ఆయన వాపోయారు. ఏపీ భూమి హక్కుల చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ఉవ్వెత్తున జరుగుతున్న ఉద్యమాల నేపథ్యంలో మంగళవారం ఆ విషయంపై చిలకలూరిపేటలో ప్రత్తిపాటి మీడియాతో మంగళవారంమాట్లాడారు. భూ హక్కులకు భరోసా పేరుతో వైకాపా సర్కారు తీసుకొని వచ్చిన ఈ చట్టంలో పెద్ద కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు ప్రత్తిపాటి. సంస్కరణలు చేయాలనుకుంటే మరింత పారదర్శకంగా మార్చాలి గానీ భూ వివావాదాలను సివిల్ కోర్టుల పరిధి నుంచి తప్పించి ప్రభుత్వ ఆధీనంలో నడిచే ట్రైబ్యునళ్లకు మార్చడంలో లోగుట్టు ఏమిటని ఆయన ప్రశ్నించారు. తన ఒంటెత్తు పోకడలతో రాజ్యాంగం కల్పించిన ఆస్తి హక్కును కూడా జగన్ రెడ్డి ప్రమాదంలో పడేస్తున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. అందరు ప్రభుత్వం నియమించిన అధికారులే ఉండే ట్రైబ్యునల్‌లో బాధితులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఎక్కడుందని నిలదీశారు ప్రత్తిపాటి. ఇవన్నీ చూస్తుంటే జగన్ తన అధికారబలం, మందబలం ఉపయోగించి కబ్జా చేసి వేలాది ఎకరాల భూమి హక్కుల్ని తన సొంతం చేసుకోవడానికే ఈ దుర్మార్గపు చట్టం తీసుకు వచ్చినట్లు కనిపిస్తోందని ఆరోపించారు. ఇప్పటికే తీసుకుని వచ్చిన జిరాక్స్ రిజిస్ట్రేషన్ విధానం కూడా అందులో భాగంగానే కనిపిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ప్రజావ్యతిరేకమైన చట్టం కాబట్టే న్యాయవాదులు, రైతుసంఘాలు, ప్రజాసంఘాలు, మేధావులు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు ప్రత్తిపాటి. ఒక్క జ్యుడీషియల్ సభ్యుడు కూడా లేకుండా అందరు తను ఏం చెబితే అదే వినే అధికారులతో జగన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్ర ల్యాండ్ టైటిలింగ్ అథారిటీనే రాబోయే ఉపద్రవాలకు నిదర్శనమన్నారు ఆయన. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కూడా ఈ విషయంలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, తమ ప్రభుత్వం రాగానే పాత విధానాన్నే అవసరమైన మార్పులతో పునరుద్ధరించి తీరుతామన్నారు. ప్రజలు తమతమ ఆస్తులు కాపాడుకోవాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన కూటమిని భారీ ఆధిక్యంలో గెలిపించడమే ప్రత్తిపాటి మార్గమన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పట్ల బాధ్యతగా స్పందిస్తున్న యుటిఎఫ్

### ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య



పెదకూరపాడు మేజర్‌న్యూస్: యుటిఎఫ్ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పట్ల బాధ్యతగా స్పందించడం జరుగుతుందని మండల పెదకూరపాడు మండల ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య అన్నారు. ఐఖ్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెదకూరపాడు మండల శాఖ తరపున 2024 సంవత్సర యుటిఎఫ్ క్యాలెండర్ మరియు డైరీలు ఆవిష్కరణ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంకొండ మీరయ్య పాల్గొని క్యాలెండర్ మరియు డైరీలను ఆవిష్కరించి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన, నిబద్ధత గల సంఘంగా యుటిఎఫ్ ఉపాధ్యాయుల సమస్యలపట్ల మరియు సామాజిక అంశాల పట్ల స్పందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారి టి.సత్యనారాయణ, పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వి.రమణ, యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు షేక్ హాసం, అధ్యక్షుడు చిర్రా శ్రీనివాస రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎ.వి. సతీష్ కుమార్, యమ్. రాధాకృష్ణ, కె.గాయత్రి, యన్.కాత్యాయని,జిల్లా కౌన్సిల్ సభ్యులు, బెల్లంకొండ శివ శంకర్రావు,శీలంనేని సాంబశివరావులు, యుటిఎఫ్ పెదకూరపాడు మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.